క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



చెన్నారావుపేట : మండలంలోని జల్లీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం డీటీఎఫ్ మండల శాఖ డైరీ, క్యాలెండర్‌ను నోడల్ అధికారి సరళ, డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఆంగోత్ భద్రయ్య, ప్రధాన కార్యదర్శి యాకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ గ్రామ పంచాయతీకి ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. అలాగే విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యవేక్షణ అధికారుల పోస్టులను, పదోన్నతులు భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురయ్య, కట్టస్వామి, వెంకటేశ్వర్లు, సుధాకర్, నల్ల రవి, ఈర్య, కుమారస్వామి, వెంకన్న, నర్సయ్య, సౌమ్య, శిల్ప, హేమలత ఉన్నారు.

నేటినుంచి క్రికెట్ టోర్నీ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో అల్లం బాలకిషోర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఎంఎస్‌టీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ గురువారం ప్రారంభమవుతుందని నేతాజీ సర్వీస్ టీం ప్రతినిధి మొగసాని శంకర్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు టీంగా ఏర్పడి ఎంట్రీ ఫీజు కింద రూ.500 చెల్లించి పోటీల్లో పాల్గొనాలన్నారు. ఇన్నింగ్‌కు 12 ఓవర్ల చొప్పున టెన్నిస్ బాల్‌తో మ్యాచ్‌లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.35 వేలు, రెండో బహుమతిగా రూ.15 వేలు నగదు అందిస్తామని చెప్పారు.

ఆర్థికసాయం



పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన నీరటి వీరన్న ఇటీవల మృతిచెందాడు. కాగా, 1992వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జూలపల్లి రత్నాకర్‌రావు, గుర్రం యాదగిరి, వేమూరి సోమేశ్వర్, నీరటి సదానందం, నరుకుడు రవీందర్, బుద్ద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



రాయపర్తి : బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన చిలుముల కృష్ణ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షుడు మరిపడగ చంద్రశేఖర్ చేతులమీదుగా బుధవారం నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. బహుజనులను ఒక తాటిపైకి తీసుకొచ్చి రాజ్యాధికార లక్ష్యమే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు.

నిర్మాణాన్ని నిలిపివేయాలి

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న ఓ ఫంక్షన్‌హాల్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు వెంకన్న, సుధాకర్, కుమారస్వామి, కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నారని, తక్షణమే అధికారులు వాటిని నిలిపివేయాలని కోరారు.

నేత్ర వైద్యశిబిరం



రాయపర్తి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలను నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రావుల అనిల్‌కుమార్ తెలిపారు. ఆపరేషన్లు అవసరమైన వారిని ఈనెల 17న హనుమకొండకు తీసుకెళ్లి తిరిగి ఇళ్లకు చేర్చుతామన్నారు. నిరుపేదలకు క్లబ్ సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ బుద్ధ సునీల్‌కుమార్, మందాటి సుదర్శన్ రెడ్డి, సరికొండ కృష్ణారెడ్డి, సర్పంచ్ గారె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకొమ్మలు తొలగించరూ..



తుంగబంధం కాల్వలో పడిన చెట్టు కొమ్మలు

- కాల్వల ద్వారా సాగునీరు విడుదల
- పట్టించుకోని సంబంధిత అధికారులు

ఖానాపురం : పాకాల ఆయకట్టు కింద యాసంగిలో 29,500 ఎకరాల్లో వరి పంట సాగుకు తుంగబంధం, సంగెం కాల్వల ద్వారా నీరు విడుదల చేశారు. పాకాల తూము దిగువన కాల్వపై పెద్ద చెట్టు ఉంది. ఇటీవల ఆ చెట్టుకొమ్మలు విరిగి కాల్వలో అడ్డంగా పడిపోయాయి. కొమ్మలు అలాగే ఉండగానే సాగునీరు విడుదల చేశారు. కాల్వలో పడిన చెట్టు కొమ్మలను తొలగించాల్సిన అధికారులు తమకేమీ పట్టింపులేదనే విధంగా వ్యవహరించడంతో చెట్టు కొమ్మలు కాల్వలోనే న్నాయి. చెట్టుకొమ్మలు కాల్వలో పడిపోయిన విషయాన్ని ఇరిగేషన్ అధికారులు గ్రహించినప్పటికీ ఎందుకు తొలగించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరాకు అడ్డుగా ఉన్న చెట్టుకొమ్మలను తొలగించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

వృథా నీటిని అరికట్టాలి

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట చెరువు తూము నుంచి వృథాగా పోతున్న నీటిని అరికట్టాలని సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల రవి, మొగిలి కేశవరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం చెరువు తూమును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 ఎకరాలకు యాసంగి సాగుకు ఉపయోగపడాల్సిన నీటిని గుర్తు తెలియని వ్యక్తులు తూము ద్వారా నీరు వదిలారని అన్నారు. నీటిని ఆపి అవసరం మేరకు విడుదల చేయాలని, దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, కుమారస్వామి, దేవ్‌సింగ్ తదితరులు ఉన్నారు.

'మోటార్ వెహికిల్ చట్ట సవరణ సరికాదు'



వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్ట సవరణ చేస్తూ డ్రైవర్లను బాధ్యుడిగా చేసిన చట్టం సరికాదని తెలంగాణ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గోనె యువరాజు, డివిజన్ అధ్యక్షుడు గుబల సుధాకర్, ప్రధాన కార్యదర్శి సకినాల రవి అన్నారు. ఈ మేరకు నేటి(గురువారం) నుంచి దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో నియోజకవర్గ వాహన డ్రైవర్లు పాల్గొంటున్నారని బుధవారం ట్రస్మా డివిజన్ అధ్యక్షుడు పి.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న ప్రతి డ్రైవర్ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్ల డ్రైవర్లు వీధిన పడే పరిస్థితి ఉందని, చట్టం మార్పు చేస్తే డ్రైవర్లకు రక్షణగా ఉంటుందన్నారు. డ్రైవర్లకు రక్షణగా ఉండాల్సింది పోయి నష్టం జరిగే విధందగా ఉందని, వెంటనే చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని లేదంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, నాగరాజు, సంపత్, కాసీం, కిరణ్, కుమార్, సాగర్, రమేష్, మోహన్, రాజేందర్, కుమారస్వామి, రాజ్‌కుమార్, సందీప్, రాజు, వెంకన్న, వినయ్, సురేష్, రహీం, కేదారి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

నర్సంపేట రూరల్ : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ. రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో మంగళవారం రాత్రి 13వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈవేడుకలకు రాజేంద్రప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఎంతో మంది విద్యార్థులు మెడిసిన్, ఐటీ రంగాల్లో స్థిరపడ్డారన్నారు. ప్రణాళిక బద్ధమైన ప్రయత్నం, సానుకూల ఆలోచన ధోరణి వల్ల దేశం ప్రగతి బాటలో పయనిస్తుందని, పట్టుదల, కృషి, ఆశయం ఉంటే సాధించలేనిది ఏది ఉండదన్నారు. విద్యార్థులు చదువులోనేకాకుండా క్రీడారంగం, సాంస్కృతిక రంగాల్లో రాణిస్తూ అత్యుత్తమ ప్రతిభను కనబర్చాలన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నృత్యాలు, నాటికలు, బుర్ర కథలు, పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల ట్రెజరర్ డాక్టర్ వనజ, సెక్రటరీ రాజేశ్వర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ దృశ్యంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ పావని, డాక్టర్ కీర్తన, ఏఓ సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'దళిత బంధు' నిధులు విడుదల చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న లబ్ధిదారులు

నెక్కొండ : దళితుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంపికైన వారికి దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం లబ్ధిదారులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పటి ప్రభుత్వంలో అధికారుల సమక్షంలో దళిత బంధు పథకానికి అర్హులుగా ఎంపికైన వారికి వివక్ష చూపకుండా పథకం అందించి, ఆదుకోవాలి కోరారు. లబ్ధిదారులు ఈదునూరి యాకయ్య, మాతంగి రాజు, ఈదునూరి రమేష్, ప్రభాకర్, తడుగుల జనార్దన్, వెంకన్న, చెరుకు యాకాంతం, కందిక శ్రీనివాస్, బిర్రు సతీష్ పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన నాయకులు

ఐనవోలు : ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన గైకాడి అనిల్‌కుమార్‌ను బుధవారం పలువురు నాయకులు వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, కాంగ్రెస్ పార్టీ, ఎంఏఎఫ్, స్వచ్ఛంద సంస్థ నాయకులు బొక్కల నారాయణ, కట్కూరి ప్రవీణ్, రమేష్, సతీష్ , రాజారపు రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

సమర్థవంతంగా పని చేయాలి

నర్సంపేట : ఉద్యోగులు నిరంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సమర్థవంతంగా పని చేసి ప్రభుత్వానికి, టీఎన్‌జీఓస్ సంఘానికి మంచి పేరు తేవాలని టీఎన్‌జీఓస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని టీఎన్‌జీఓస్ కార్యాలయంలో నర్సంపేట తాలూకా కార్యవర్గ సమావేశం బుధవారం కడారి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో వివిధ శాఖలలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో నర్సంపేట తాలూకా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడారి సురేష్‌రెడ్డి, కార్యదర్శిగా గుళ్లపల్లి శ్రావణ్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సంజీవ, భాస్కర్, రామలింగయ్య, నాగేందర్, సాయిరాంనాయక్, శ్రావణ్, జ్యోత్స్న, రమాదేవి, సంయుక్త, కార్యదర్శిగా వినోద్, శేఖర్, రజాక్, రమేష్, శ్యామల, రమ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా రంజిత్, మాషుక్, సలీం, ప్రచార కార్యదర్శులుగా రాంబాబు, నవీన్, వేణు, కార్యవర్గ సభ్యులుగా నీరజ, సందీప్‌నాయక్, మీనాలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, పంచాయతీ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘు, సదానందం, జిల్లా బాధ్యులు రజిత, రాజేష్, కుమారస్వామి, సత్యనారాయణ, ఆజార్, ఐసీడీఎస్ ఫోరం అధ్యక్షురాలు రాజేశ్వరి, డివిజన్‌లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.


నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన రెయిన్ బో పెయింటర్స్ కార్యవర్గం

నెక్కొండ : మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రెయిన్ బో పెయింటర్స్ యూనియన్ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా కందిక శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా తాటికాయల యాకయ్య, లైశెట్టి వినయ్, కార్యదర్శిగా ఈదునూరి దిలీప్, కోశాధికారిగా సింగం ప్రశాంత్‌ను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెయింటర్లను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈదునూరి అనిల్, మైదం రాజు, ఒడ్డూరి సంపత్, సింగం కళాకర్, కొంగర రవి, మాంకాల మధు, దంతాల శ్యామ్, యాకయ్య, శివ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

నర్సంపేట : నర్సంపేట డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో బుధవారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడిగా మేరుగు మోహన్, గౌరవ అధ్యక్షుడిగా గొడిశాల సదానందం, ఉపాధ్యక్షుడిగా మహాదేవుని జగదీష్, డివిజన్ కార్యదర్శిగా కె.రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శిగా నల్ల వంశీధర్‌రెడ్డి, కోశాధికారిగా పాలసాని రవి, ముఖ్య సలహాదారులుగా బొందలపాటి కిరణ్, ఎర్రబెల్లి విద్యాసాగర్, ఊరటి రాజు, తాళ్లపెల్లి సురేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా మధు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సానబోయిన రాజు, సంగినేని ప్రశాంత్, గాద్ల ప్రదీప్, హింగే రాజు, దొమ్మటి ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు మేరుగు మోహన్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆటో యూనియన్ కార్యవర్గం



చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కన్నం విజయ్, ఉపాధ్యక్షుడిగా గుండె చంటి, కార్యదర్శిగా కొత్తపల్లి రాజు, సహాయ కార్యదర్శిగా గుర్రం రవి, కార్యవర్గ సభ్యులుగా నూనె స్వామి, బానోత్ ప్రవీణ్, ముత్యాల సారంగం, గౌరవ అధ్యక్షులుగా కన్నం వెంకన్న, అబ్బుదాసి భాస్కర్, మహేందర్, రాకేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు తదితరులు ఉన్నారు.

వైస్ ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి



ఆర్‌సీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : నర్సంపేటలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థిని చితకబాదిన వైస్ ప్రిన్సిపాల్‌పై తక్షణమే చర్య తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్‌సీఓకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని చితకబాదిన ఘటనపై నిజ నిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ రిసోర్స్ పర్సన్ చింతం సదానందం, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేశ్, ఎంఎస్ఎఫ్ నాయకులు చింతం సిద్ధుతో పాటు తదితరులు ఉన్నారు.

దీపాదాస్ మున్షీని కలిసిన ఎమ్మెల్యే



దీపాదాస్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీని బుధవారం హైదరాబాద్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఆమెను కలిసి కాంగ్రెస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల సమయాత్తానికి తనవంతు కృషి చేస్తానని ఆయన వివరించారు.

ఎల్ఓసీ అందజేత

వర్ధన్నపేటకు చెందిన కె.రాజేందర్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో ఆయన కుటుంబీకులకు బుధవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఎమ్మెల్యే నాగరాజు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని అందజేశారు. కార్యక్రమాల్లో న్యాయవాది నిమ్మాని శేఖర్‌రావు, కుందూరు వెంకట్‌రెడ్డి, పింగిళి వెంకట్రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, యువ నాయకుడు రుగ్వేద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లతో పాటు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ, రోటరీ క్లబ్ సభ్యులు మండ వేణు, పరుపాటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ..25 మంది విద్యార్థినులకు సైకిళ్లు, 31 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశామన్నారు. ప్రతి ఏడాది రోటరీ క్లబ్ వారు పాఠశాలకు లాప్‌టాప్, సైకిళ్లు అందించారని, విద్యార్థులు చదువులో రాణిస్తే క్లబ్ తరపున అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 9.5 జీపీఏకు మించిన విద్యార్థులకు ఆర్థిక సాయం ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీరావు, ఇంద్ర సేనారెడ్డి, సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, ఉదయ్‌కుమార్, సీహెచ్ మాధవి, సుందర్, మురళి, రవీందర్, జాహేద్, రాజిరెడ్డి, ఇందిర, తదితరులు ఉన్నారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మార్త నాగరాజు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌లో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పట్టించుకోకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కూళ్లు, హాస్టళ్లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. హాస్టళ్లలో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు సాగర్, రాకేష్, అజయ్, వంశీ, సాయి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల వితరణ



ఖానాపురం: అక్షింతలతో శోభాయాత్రగా వెళ్తున్న భక్తులు



నర్సంపేట: అక్షింతలు అందజేస్తున్న అర్చకులు

దుగ్గొండి : రామజన్మ భూమి అయోధ్య నుంచి చాపలబండ గ్రామానికి చేరిన అక్షింతలను సర్పంచ్ ఎడెల్లి రజితఉమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి వితరణ చేశారు. స్థానిక భజన మండలి సభ్యులు నగర సంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో విప్లవచారి, అనిల్, సుమలతలతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

సహస్రనామ పారాయణం

నర్సంపేట : పట్టణంలోని జ్యోతిహనుమంతరావు గృహంలో బుధవారం రాత్రి శ్రీలక్ష్మి అష్టోత్తర విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమం వికాస తరంగిణి కార్యకర్తలు, భక్తులు, మహిళల సమక్షంలో నిర్వహించారు. అనంతరం వికాస తరంగిణి బాధ్యులు కృష్ణారావు, రంగనాథస్వామి భక్తులకు ఇంటింటా అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ, ఆలయ దృశ్య మాలిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు శ్రీధర్, మనెమ్మ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని రామాలయంలో బుధవారం మండల అధ్యక్షుడు మల్లికార్జున్ రాములోరి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రామాలయానికి అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను మండలంలోని తూర్పుతండా సర్పంచ్ రవి, గుగులోతుతండా సర్పంచ్ మోహన్‌తో పాటు మరికొంత మందికి అందజేశారు.

ఖానాపురం : మండలంలోని వేపచెట్టుతండాలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయంలో సర్పంచ్ భూక్య పద్మావతి వెంకన్న, ఉపసర్పంచ్ దేవేందర్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. గ్రామస్తులు రవి, శ్రీను, రమేష్, హేమ, విజయ్, రమేష్, శ్రీరాం, లక్ష్మణ్, సంతోష్, రమేష్, రాజు, వెంకన్న, సురేష్, శంకర్ పాల్గొన్నారు.



దుగ్గొండి: చాపలబండలో అక్షింతలతో భక్తులు



ఖానాపురంలో..



పర్వతగిరి: అక్షింతలు అందజేస్తున్న మల్లికార్జున్

డాటా ఎంట్రీ పకడ్బందీగా చేపట్టండి



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న రవీందర్

సంగెం : ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి, మైనింగ్ ఏడీ రవీందర్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. నమోదు చేసిన తర్వాత దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు వందశాతం, టీమ్ లీడర్లు 5శాతం తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్య, ఏఓ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.